

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 30 ఆగస్టు 2025 7 పేజీలు




### పునరావాస సహాయక చర్యలు

# ముమ్మరం చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గత మూడు రోజుల కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లాలో అధిక వర్షాల వల్ల సంభవించిన వరద అనంతరం ఆయా పునరుద్ధరణ పనులను పరిశీలించారు. అధిక వర్షాలతో ముంపుకు గురైన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిఆర్ కాలనీలో పర్యటించి ప్రజల సాధారణ జీవనానికి ఇబ్బంది కలుగకుండా చేపట్టిన విద్యుత్, డ్రైనేజ్, త్రాగునీరు సరఫరా, రహదారుల పునరుద్దరణ తదితర పనులను వేగవంతం చెయ్యాలని సంభందిత అధికారులను ఆదేశించారు. కామారెడ్డి పట్టణ పరిధిలోని పెద్ద చెరువును సందర్శించి



వాటర్ ఫిల్టర్ ను పరిశీలించి కామారెడ్డి పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా శుద్ధి చేసిన త్రాగునీటిని నిరంతరాయంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు (మిగతా 2లో)






### కెసిఆర్, హరీష్‌రావులను అసెంబ్లీ వేదికగా

# దోషులుగా నిలబెట్టబోతున్నాం...

- వందేళ్లు ఉండాల్సిన ప్రాజెక్టు మూడు ఏళ్లకే కూలిన కాళేశ్వరం ప్రాజెక్టు
- బిఆర్ఎస్, బిజెపి లకు 42 శాతం బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధి లేదు..
- నిజామాబాద్ రూరల్ లోనివరద బాధితులను ఆదుకుంటున్నాం
- వరదలపై ఎప్పటికప్పుడు స్పందించి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నాం...
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కాళేశ్వరం ప్రాజెక్టు అతిపెద్ద స్కాండలని, గత కెసిఆర్ ప్రభుత్వం సుమారు లక్ష కోట్ల ఖర్చుపెట్టిన ప్రాజెక్టు నిర్వీర్యం అయిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వంద ఏళ్లు ఉండాల్సినది, మూడేళ్లకే కూలిందని, గత ప్రభుత్వం (మిగతా 2లో)




### తుది ఓటరు జాబితా

# రూపకల్పనకు సహకరించాలి

## - కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, ఈ నెల 30వ తేదీ వరకు తెలియజేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు(మిగతా 2లో)

# వరద ప్రాంతాలను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

## - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**సూర్య రెంజల్** 2లో





### వరద ప్రభావిత ప్రాంతాల్లో

# ముమ్మరంగా సహాయక చర్యలు

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

## - జల దిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల సందర్శన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద తాకిడికి గురైన ప్రాంతాలలో సహాయక చర్యలను ముమ్మరం చేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ కారణంగా జల దిగ్బంధంలో చిక్కుకున్న కొప్పర్గ - హంగర్గ, సాలూర - ఖాజాపూర్ గ్రామాలను (మిగతా 2లో)





# కెసిఆర్, హరీష్ రావులను అసెంబ్లీ వేదికగా దోషులుగా నిలబెట్టబోతున్నాం...

**(మొదటి పేజి తరువాయి)**

తప్పు చేయలేదని బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, హరీష్ రావులు అంటున్నారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కమిటీ ఇచ్చిన నివేదిక అసెంబ్లీలో పెట్టుతున్నామని, కెసిఆర్ హరీష్ రావులు దోషులుగా తేలారని, రేపు జరగబోయే అసెంబ్లీ లో అసెంబ్లీ వేదికగా వారిద్దరిని దోషులుగా నిలబెట్టబోతున్నామని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. కెసిఆర్ ముందు నుంచి ఘోష్ కమిటీని వ్యతిరేకిస్తూ, కమిటీ నివేదిక వచ్చిన తర్వాత కోర్టుని ఆశ్రయించి, నివేదిక నిలిపిం చేయాలని కోర్టులో పిటిషన్ వేశారని, ఇదంతా చూస్తే బిఆర్ఎస్ గత ప్రభుత్వం కెసిఆర్ తప్పు చేసినట్టు అర్థం అవుతుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టామని, చట్టం చేసి గవర్నర్ పంపితే గవర్నర్ సంతకం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించగా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ఇవ్వడానికి వెనకడుగు వేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇచ్చి, పార్లమెంటులో మద్దతు ఇవ్వకపోవడం టిఆర్ఎస్ బిజెపి లకు రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేదని అన్నారు. కొత్తగా రిజర్వేషన్లలలో ఎవరికి ప్రవేశం ఇవ్వలేదని, బిజెపి పాలిత ప్రాంత రాష్ట్రాలలో ముస్లింలు బీసీల్లో ఉన్నారని, ఈ వంకతో రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి వారు పాలించే రాష్ట్రాల్లో ముస్లింలను తొలగించి చూపాలని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బిసీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని అన్నారు. అలాగే గురువారం రోజున నిజాంబాద్ రూరల్ నియోజవర్గంలో కొన్ని గ్రామాలను ముంచేత్తిందని, వాడి, కొండూర్, బీరప్ప తండా,నడిమి తండా, లక్ష్మీ చెరువు తండా, చిన్న వాల్గోట్ పెద్ద వాల్గోట్ గ్రామాలలోకి భారీ ఎత్తున నీళ్లు వచ్చాయని, వందేళ్లలో లేనంత వరద వచ్చిందని అక్కడ ప్రజలు తెలిపారని అన్నారు. ఇక్కడ ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదని, ఆస్తి నష్టం జరిగిందని, వరదలపై ఎప్పటికప్పుడు స్పందించి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొంతమందిని పునర్ నివాసం కోసం ఓనాజిపేట్ గ్రామంలోని హైస్కూల్లో ఏర్పాటు చేశామని వారికి ఎప్పటికప్పుడు వైద్య కోసం క్యాంపు ఏర్పాటు చేశామని అన్నారు. ఆహారం, నీళ్ల వసతి కల్పించామని అన్నారు. అలాగే డిచ్పల్లి మండలం బర్దిపూర్ ధర్మారం వాగు పక్కన నివసిస్తున్న ప్రజలకు వరద ముంచేసిందని , వారిని ధర్మారం హైస్కూల్లోకి తరలించామని అన్నారు, వారికి ఆహారం, నీళ్లు బట్టలు వైద్య సదుపాయాలు కల్పించామని అన్నారు. అలాగే బోర్గం బ్రిడ్జికి అనుకొని ఉన్న వాగులు ప్రక్కన ఉన్న పాంగ్ర ప్రజలను ఒక ఫంక్షన్ హాల్ లో నివాసం ఏర్పాటు చేశామని అన్నారు. వీరికి ఆహార సదుపాయాలు కల్పించామని, నిత్యవసరాలు, వైద్య సదుపాయం కల్పించామని అన్నారు. కొంతమంది ఇల్లు ఫాక్షికంగా దెబ్బ తిన్నాయని అన్నారు. త్వరలో అధికారులు విచారణ చేపట్టి నివేదిక ఇచ్చిన తర్వాత వారికి అన్ని విధాలు ఆదుకుంటామని అన్నారు. గత రెండు రోజుల్లోగా కురిసిన వర్షం వల్ల జరిగే నష్టం విషయంపై నివేదికలు తెప్పించుకు ంటున్నామని, వారిని ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఐ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, డిచ్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొలసాని శ్రీనివాస్, డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ బాగా రెడ్డి,నరేందర్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస సహాయక చర్యలు ముమ్మరం చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

సూచించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని బిక్కనూర్ వాగుపై గల చెక్ డ్యాంను పరిశీలించి వెంటనే మారమ్మత్తు పనులు పూర్తి నీరు నిలువ ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. బిక్నూరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావాస కేంద్రమును పరిశీలించి ప్రజలకు కల్పించిన సౌకర్యాలపై అరా తీసి పునరావాస కేంద్రాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామం వద్ద కామారెడ్డి ఎల్లారెడ్డి రహదారిలో ఆర్ %డ%బి రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా వెంటనే రోడ్డు పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజుల నుండి నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి సమస్య వచ్చిన ప్రజలకు ఇబ్బంది సహాయక చర్యల కోసం జిల్లాలో నాలుగు ఎస్.డి.ఆర్.ఎఫ్ మరియు రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని ముంపుకు గురైన జిఆర్ కాలనీలో ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించి వేడి వేడి ఆహారాన్ని, శుద్ధమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని, దెబ్బ తిన్న రహదారులు, విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించబడుతున్నాయని తెలిపారు . జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్ మున్సిపల్ కమిషనర్ రాజేందర్రెడ్డి విద్యుత్ శాఖ రెవెన్యూ శాఖ ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

**సూర్య రెంజల్**

గత రెండు రోజుల నుంచి భారీగా కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ కెనాల్ నుంచి అదే విధంగా మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు గోదావరి ప్రాంతం నుంచి భారీగా వరదలు వస్తున్న సందర్భంగా కందకుర్తి గోదావరి బ్రిడ్జి మరియు పుష్కర ఘాట్లను మరియు వరద ప్రాంతాలను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. శుక్రవారం రెంజల్ మండలం లోని కందకుర్తిలో గల ఎగువన నిజాంసాగర్ కెనాల్ నుండి భారీగా వస్తున్న వరద ప్రవాహం వలన కందకుర్తి గోదావరి బ్రిడ్జి గోదావరి బ్రిడ్జి నుంచి భారీగా వస్తున్న వరద కందకుర్తి చుట్టుపక్కల ప్రాంతాలను ముంపుకు గురైన దానిని మరియు చుట్టుపక్కల వరద ప్రాంతాలను పర్యవేక్షించినారు. అదేవిధంగా వరద నీరు తాడిబిలోని దగ్గర్లో గల బైంసా మరియు బాసర వెళ్లే రోడ్డుపై నుంచి వరద నీరు పారుతున్న దాన్ని కూడా పర్యవేక్షించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రానున్న రెండు, మూడు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. అత్యవసర సమయంలో సంబంధిత రెంజల్ పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలని తెలియజేశారు. ఏదైనా కూలిపోయే స్థితిలో గల ఇళ్ళను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలైన గవర్నమెంట్ స్కూల్లో వాళ్లను షెల్టర్ తీసుకోవాలని చెప్పేసి ప్రజలను కోరడమైనది. ఆయన వెంట బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ శ్రీ విజయ్ బాబు, రెంజల్ %వా×% శ్రీ కె. చంద్ర మోహన్ , మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్, రెటవెన్ను సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వరద ఉధృతతో పలు గ్రామాలకు రాకపోకల బంద్

**సూర్య రెంజల్ :**

మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి వరద ఉధృతి ఉప్పెనంగా పొంగి పొర్లుతూ ఉండడంతో తెలంగాణ- మహారాష్ట్ర రాకపోకలు బంద్ కొనసాగుతూనే ఉంది. శుక్రవారం మండలంలోని నీలా- హంగార్గ మరియు బోర్గం తాటిబిలోలీ గ్రామాలకు కూడా రాకపోకలు నిలిచిపోయాయి. గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి భారీ ఎత్తున వరద నీరు రావడంతో గోదావరి, మంజీరా, హరిద్ర నదులు ఉప్పెనల ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో నది పరివాహక ప్రాంతాలలో ఉన్నటువంటి పంట నీట మునిగిపోయి భారీ ఎత్తున వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఒడ్డున ఉన్నటువంటి ఆశ్రమం చుట్టూ వరద నీరు భారీ ఎత్తున చేరుకుంది. ఆశ్రమంలో ఉన్నటువంటి గోవులను ఆశ్రమం పైన ఉన్నాయని స్థానికులు తెలిపారు. ఎగువ ప్రాంతాల నుండి ఆరు లక్షల క్యూసెక్కుల పైగా వరద నీరు రావడంతో నది పరివాహక ప్రాంత భయాందోళనకు గురయ్యారు. నది వరద ఉధృతి



ప్రభావం వైపు ప్రజలు వెళ్లకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



# వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

**(మొదటి పేజి తరువాయి)**

కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వరద తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపునకు గురైన గ్రామాల ప్రజలను బోట్ లు, ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో పునరావాస శిబిరాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్, ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస శిబిరాలలో ఆశ్రయం ఉంటున్న వారికి భోజనం, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని, ముంపు గ్రామాలలో ఎవరు కూడా చిక్కుబడిపోకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది అందరూ వరద బాధితులకు సహాయంగా నిలుస్తూ, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని, ప్రభుత్వ యంత్రాంగం యావత్తూ వారి వెంటే ఉందన్న భరోసాను కల్పించాలని హితవు పలికారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురైన వరి, సోయా, పత్తి, కంది తదితర పంటలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటి ఉధృతి తగ్గిన వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతామని బాధిత రైతులకు తెలిపారు. ప్రస్తుతం ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ, వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగించడంపై దృష్టిని కేంద్రీకరించామని అన్నారు. శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తడం వల్ల బ్యాక్ వాటర్ కారణంగా ఆయా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ద్వారా 5 లక్షల క్యూసెక్కుల పైచిలుకు వరద జలాలను ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి వదులుతున్నామని తెలిపారు. దీనివల్ల ముంపు గ్రామాల్లో బ్యాక్ వాటర్ తగ్గి, శుక్రవారం సాయంత్రం నాటికి జలదిగ్బంధం నుండి బయటకు వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు, 7వ బెటాలియన్ పోలీసు బృందాలు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయని, వరద తగ్గిన వెంటనే దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సదుపాయాలు పునరుద్ధరిస్తామని అన్నారు. భారీ వర్షాలతో వరద ఉధృతి కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ రామారావు తదితరులు ఉన్నారు.

# తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

**(మొదటి పేజి తరువాయి)**

జరిపిన మీదట సెప్టెంబర్ 2 వ తేదీన వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా, ఈ నెల 30 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 31న అభ్యంతరాలను పరిష్కరిస్తామని, అనంతరం సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఈ నెల 30న( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పి టి ఎఫ్ అశోక్ సేవలు మరువలేనివి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని ప్రాథమికున్నత పాఠశాల హనుమాన్ నగర్ (పడగల్ వడ్డెర కాలని) లో గత 40 సంవత్సరాలుగా అటెండర్ గా పనిచేయుచున్న అశోక్ సేవలు మరువలేని పాఠశాల ఉపాధ్యాయులు ప్రజలు గుర్తుచేసుకున్నారు. పాఠశాల సిబ్బంది, గ్రామ అభివృద్ధి కమిటీ, పిఆర్టియు మండల శాఖ, మండల విద్యాశాఖ శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ప్రస్తుత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు కలిసి ప్రధానోపాధ్యాయురాలు అంబుజరాని ఆధ్వర్యంలో అశోక్ కు గోద్రెజ్ రిఫ్రిజిరేటర్ ను బహుకరించారు. అలాగే గ్రామాభివృద్ధి కమిటీ తమ గ్రామంలో 40 సంవత్సరాలుగా పాఠశాలకు సేవ చేసినందుకు కృతజ్ఞతగా వారు రూపాయలు 20,000 బహుమతిగా అందజేశారు. పిఆర్టియు ప్రధాన కార్యదర్శి నరసింహారావు మాట్లాడుతూ అశోక్



లాంటి అటెండర్లు అరుదుగా ఉంటారని, వారికి ప్రభుత్వం పి టి ఎఫ్ లకు ఇచ్చే జీతం సరిపోక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అయినా అశోక్ లాంటి ఎంతోమంది పి టి ఎఫ్ లు వారి సేవలు రెగ్యులర్ అటెండర్ కంటే కూడా ఎక్కువగా పాఠశాలలో అందిస్తున్నారని వారు కొనియాడారు. మండల విద్యాధికారిని రేణుక మాట్లాడుతూ అశోక్ ప్రతినిత్యం పాఠశాల లకు వారి గ్రామంనుండి సైకిల్ పై వచ్చి విశేషమైన సేవలు అందించారని, అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు అంబుజ రాణి, అతిథులు పుష్పకర్ రావు, వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి భరత్ మాట్లాడుతూ అశోక్ పాఠశాలలో కేవలం అటెండర్ గానే కాకుండా ఉపాధ్యాయుడుగా కూడా గతంలో టీచర్లు లేని సమయంలో విద్యార్థులకు విద్యాబోధన కూడా చేసి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిలో కూడా అందరిచే అశోక్ సార్ అనిపించుకున్నారని వారన్నారు. ఇంతటి 40 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఇతనికి సర్వీస్ రెగ్యులరైజ్డ్ కాకపోవడం దురదృష్టకరమని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబుజా రాణి అధ్యక్షత వహించగా, మండల విద్యాధికారి రేణుక, పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవానందం, నరసింహారావు, అంక్సాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరి, సెక్రెటరీ భరత్, పాఠశాల లో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు పుష్పాకర్ రావు, సాయన్న వసుంధర ,వినోద్ కుమార్, పిఆర్టియు మండల కార్యదర్శి అంజలి, ఉపాధ్యాయులు నరసయ్య, గీత, గోదావరి, వీణ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై కలెక్టర్ సమీక్ష

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలు, నిజాంసాగర్ ప్రాజెక్టు కింద పెరిగిన జలమట్టం వల్ల బోధన్ సాలుర మండలంలోని నాలుగు గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఈ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తాము ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. నిన్న మధ్యాహ్నం నుంచి వర్షాలు తగ్గినప్పటికీ, నిజాంసాగర్ నుండి వచ్చే నీటి ప్రవాహం వల్ల బోధన్ ఏరియాలో నాలుగు గ్రామాలు చుట్టూ నీరు చేరింది. దీనిపై తాము వెంటనే చర్యలు తీసుకున్నామన్నారు. నిజాంసాగర్ నుండి నీటి విడుదలను తగ్గించామని, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్ఆర్ఎస్‌పి) లో నీటి విడుదలను పెంచాలని అభ్యర్థించామన్నారు. ఈ చర్యల వల్ల దిగువ ప్రాంతాలలో నీటిమట్టం తగ్గుతుందని ఆశిస్తున్నామని, ప్రస్తుతం, ఎస్డీఆర్ఎఫ్, 7వ బెటాలియన్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు చేపడుతున్నాయన్నారు. వారు పడవలను ఉపయోగించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆంగర్గా గ్రామంలో ఇప్పటికే 86 మందిని బయటకు తీసుకొచ్చి, సహాయ శిబిరాలకు పంపామని, ఇక్కడ నుంచి కోరిన తర్వాత సాలూరు మండలంలోని. ఖాజాపూర్. హుంసా. మందన్న గ్రామానికి కూడా బృందాలు వెళ్తున్నాయని, శుక్రవారం సాయంత్రం వరకు నీటి మట్టం తగ్గుతుందని భావిస్తున్నామన్నారు. మొత్తం పరిస్థితి అదుపులో ఉంది, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వరదలు తగ్గిన తర్వాత పంటలు, రహదారులకు జరిగిన నష్టంపై పూర్తి నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపుతాము. నష్టపరిహారం, సహాయ కార్యక్రమాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. కలెక్టర్ మాటలను బట్టి పరిస్థితి నియంత్రణలో ఉందని, ప్రజలకు అవసరమైన అన్ని సహాయక చర్యలు అందిస్తున్నారని తెలుస్తోంది. వరదలు తగ్గిన తర్వాత నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపించనున్నారు.

## ఆదర్శంగా తీసుకొని సేవలు అందించాలి

**-ఎన్ డి సి సి బి డైరెక్టర్ మోత్కు భూమన్న**

**సూర్య మోర్తాడ్**



గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ డి సి సి బి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా స్వరూప విధులు నిర్వహిస్తూ, ఇటు బ్యాంక్ సిబ్బందితో, అటు ఖాతాదారుల్లో మంచి ఆదరాభిమానాలు పొందిన స్వరూప ను ఆదర్శంగా తీసుకొని, సేవలందించాలని ఎన్డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న అన్నారు. పదవి విరమణ పై వెళ్తున్న స్వరూప ను బ్యాంక్ సిబ్బంది, డైరెక్టర్ మోత్కు భూమన్న శాలువాతో సన్మానించి, పూలమాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. మండల కేంద్రంలోని ఎన్డీసీసీబీ బ్యాంక్ వద్ద నిర్వహించిన కార్యక్రమం అనంతరం భూమన్న మాట్లాడుతూ, పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదన్నారు. పదవి విరమణ పొందినప్పుడు తోటి సిబ్బందిని విడిచి వెళ్లడం అంటే ఒక అంత బాధ గానే ఉంటుందని తెలిపారు. బ్యాంక్ లో విధులు నిర్వహించినన్ని రోజులు అందరితో కలిసి మెలిసి ఉంటూ, ఖాతాదారులు ఏదైనా సమస్య పై వచ్చినప్పుడు అట్టి సమస్యను అక్కడికక్కడే తీర్చే ప్రయత్నం చేసేవారన్నారు. అందుకే అసిస్టెంట్ మేనేజర్ స్వరూప ఖాతాదారుల్లో మంచి అభిమానాన్ని సంపాదించుకోగలిగారన్నారు. ఇదిలా ఉండగా బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ కూడా బదిలీపై వెళుతున్న సందర్భంగా బ్యాంక్ సిబ్బంది, భూమన్న కలిసి శాలువాతో సత్కరించి, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది శ్రీకాంత్, అపర్ణ, సొసైటీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంలో బాధితులను పరామర్శించిన బీజేపీ నేతలు

**సూర్య నసురుల్లాబాద్**



వర్షాల కారణంగా నస్రుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామ పునరావాస కేంద్రంలో బాధితులను శుక్రవారం బీజేపీ కామారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు సున్నం సాయిలు పరామర్శించారు.బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని,వారికి అల్పాహారం అందజేశారు.బాధితులు మాట్లాడుతూ 23 డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌లో పేరుకుపోయిన చెత్త, చెదారం కారణంగానే వరద నీరు ఇళ్లలోకి చేరిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే ఎన్నారై కోనేరు శశాంక్ దృష్టికి తీసుకెళ్లగా,ఆయన స్పందించి స్వయంగా పూడికతీత పనులను పర్యవేక్షించారు. జెసిబి సహాయంతో చెత్త, పూడిక తొలగించే పనులు చేపట్టేలా ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా సున్నం సాయిలు మాట్లాడుతూ,భారీ వర్షాల కారణంగా నీటమునిగిన పంట పొలాలు, కాలనీలను అధికారులు వెంటనే పరిశీలించాలన్నారు. నష్టపోయిన రైతులను, వరద ప్రభావానికి గురైన బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమ ంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు అనుసూరి శ్రీనివాస్, అరిగె నారాయణ, పెరిక రాములు, కంది పెద్ద మల్లేష్, ఉల్లెంగ గోపి, ఉల్లెంగ పర్వయ్య, జగ్బీర్ సింగ్, ర్యాపని మహేష్, తాటికోల్ శేఖర్, కొప్పుల సాయిలు, చందూరి సాయిలు, రామిరెడ్డి, బండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎకరానికి 25 వేల పరిహారం చెల్లించాలి

**- బీఆర్ఎస్ నేతలు**

**సూర్య నసురుల్లాబాద్**



అకాల వర్షాల కారణంగా పంటలు, ఇళ్లు, రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బాధితులకు ప్రభుత్వం వెంటనే అండగా నిలవాలి. రైతులకు ఎకరానికి రూ. 25 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.నసురుల్లాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అకాల వర్షాలకు ఇళ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించాలన్నారు మండలంలోని మూడు గ్రామాల్లో వర్షాలతో కొట్టుకుపోయిన రోడ్లు, డ్రైనేజీలను త్వరగా మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుడిసెలనరసింహులుగౌడ్,టేకుర్ల సాయిలు,వెంకట్, గంపల శంకర్, మామిడి భూమయ్య, కనుకుంట్ల శ్రీను, కుమార్, పోచయ్య,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడలకు అంక్సాపూర్ విద్యార్థుల ఎంపిక

**సూర్య వేల్పూర్**




జాతీయస్థాయిలో లగోరి క్రీడల్లో రెండవ స్థానాన్ని పొంది అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనడానికి అర్హత సాధించిన అంక్సాపూర్ విద్యార్థులు ఔరా అనిపించుకుంటున్నారు. మండల స్థాయి నుండి అంతర్జా తీయ స్థాయికి ఎదగడం చాలా గొప్ప విషయమని గ్రామస్తులు విద్యార్థు లను అభినందించారు. ఈ క్రీడలకు అంక్సాపూర్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు రుచిత, షైనీత, శృతి, అంతర్జాతీయ క్రీడలకు అర్హత సాధించి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## పలు గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల్, పచ్చల నడుకుడా, మోతే, కుకునూర్ ,కోమనుపల్లి, రామన్నపేట, తదితర గ్రామంలో శానిటేషన్ పనులను ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు నిర్వహించారు. ఇందులో భాగంగా వర్షాలు ఎక్కువ స్థాయిలో పడడంతో నీటి నిల్వ ఉన్న తొట్టెలను పాత కూలర్ పరిశీలించి నీటిని తొల గింప చేశారు. అదేవిధంగా మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్ర పరిచారు. మంచిరెడ్డి కులాయిల వద్ద మంచినీటి ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రపరిచారు. మురికి కాలువలు సరిగా లేని చోట ప్రోక్లైన్ ద్వారా వరద నీటిని వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేశా రు. శానిటేషన్ పనులను ఎంపీడీవో బాల్ కిషన్ పరిశీలించారు.

## ప్రమాదకరంగా చేపల వేట

**సూర్య బాన్సువాడ రూరల్**



ఇటీవల కురుస్తున్న కుం డపోత వర్షాలతో వాగు లు, వంకలు, చెరువులు ఉప్పొంగు తున్నాయి. పల్లెలో ప్రజల జీవనం అతలాకుతల మవుతు ంటే, చెరువులు నిండడంతో పలువురు చేపల వేటకు పోటీపడుతు న్నారు.శుక్రవారం బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామ చెరువు వద్ద యువకులు చెరువుల్లోకి దూకి వలలు వేస్తూ కనిపించారు.ప్రవాహం తీవ్రంగాఉండ టంతో ప్రాణహాని సంభవించే అవకాశం ఉన్నప్పటికీ, వర్షం ఆగగానే చేపలు పట్టేందుకు బృందాలుగా చేరారు.చెరువు అంచుల వద్ద నిలబడి వలలు విసరడం,జారిపడే పరిస్థితులు ఏర్పడటంతో స్థానికు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు హెచ్చరించినా ఎవరూ పట్టించుకోవడం లేదు.చేపల కోసం ప్రాణాలతో ఆడుకుంటున్నారు అని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు.వర్షాలు కారణంగా ఇళ్లకు, రోడ్లకు నష్టం జరుగుతుంటే, మరొకవైపు చేపల వేట పేరుతో ప్రమాదాన్ని ఆహ్వానించకూడదని పలువురు సూచిస్తున్నారు.

# పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 30వేలు నష్టపరిహారం అందించాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి - బిజెపి రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి**

**సూర్య రెంజల్**

గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి భారీ ఎత్తున వరద నీరు రావడంతో రెంజల్ మండలంలోని నీలా, కందకుర్తి, బోర్గం, తాడి బిల్లోలి గ్రామాలతో పాటు బోధన్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో మునిగిపోయినటువంటి పంటలకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామాలలో మునిగిపోయిన వరి, సోయా, పత్తి ఇతర పంటలను బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ... పంటలు నీట మునిగిపోయి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఎగువ ప్రాంతాల నుండి భారీ ఎత్తున ఐదు లక్షలకు పైగా క్యూసెక్కుల వరద నీరు వస్తుందని, ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుండి 7 లక్షలకు పైగా క్యూసెక్కుల నీరును క్రిందికి వదిలినట్ల యితే, బోధన్ నియోజకవర్గంలోని నది పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి నీరు వెళ్లిపోవడంతో పంటలను కాపాడడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులకు, మంత్రులకు కూడా సమాచారాన్ని తెలపడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల మరియు ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం తొందరగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. వీరి వెంట బిజెపి మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, బోధన్ బిజెపి కన్వీనర్ కుర్రోళ్ల శ్రీధర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సిర్పూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

**సూర్య మోపాల్**




మోపాల్ మండల ంలోని సిర్పూర్ ఉన్నత పాఠశాల లో తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం నాడు ఘనం గా జరిగింది. వ్యవ హార భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జన్మది నాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపూర్లో ఘనంగా తెలుగు భాష దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవహార భాషగా తెలుగుని గ్రాంథిక భాష నుంచి మళ్లించిన పైతాళికుడు గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. వారి అడుగుజాడలలో తెలుగు భాష ఔన్నత్యాన్ని అంద రూ కాపాడుకుంటూ, మునుముందుకు వెళ్లాలని వారు విద్యార్థులకు పిలుపు నిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకి వివిధ తెలుగు పోటీలను నిర్వహించారు. ఒక నిమిషం తెలుగులోనే మాట్లాడడం, తెలుగు అంటే నాకు ఇష్టం ఎందుకంటే.. వ్యాసరచన, తెలుగు పదవినోదం, తెలుగు పఠనం మొదలైన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులందరికీ చిమ్మపూడి ఫౌండేషన్ హైదరాబాద్ వారు అందించిన బహుమతులను ధ్రువీకరణ పత్రాలను అందించారు . తెలుగు భాష దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేష్ రావును ప్రధానోపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్ ,అక్బర్ బాషా, వందన, డాక్టర్ హజారే శ్రీనివాస్ ,లలిత పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో మిట్టాపూర్

**సూర్య- నవీపేట్**



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం అతలా కుతలంగా మారింది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షా లతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. మండలంలో గల మిట్టాపూర్ గ్రామం జలదిగ్బం ధంలో చిక్కుకుపోయింది. గురువారం అర్ధరాత్రి నుంచి వరద ప్రభావంతో పంట పొలాలు మునగడంతో పాటు గ్రామం చుట్టూ వరద నీరు చేరడంతో గ్రామస్తులు ఎక్కడికి వెళ్లకుండా రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. ఈ వరద ఇలాగే కొనసాగితే నీరు ఇండ్లలోకి చేరే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక క్రమంలో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టాలని అవసరమైతే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముంపుకు గురైన పంటల వివరాలు సేకరించండి

**- అదనపు కలెక్టర్ అంకిత్**

**సూర్య- నవీపేట్**



భారీ వర్షాలు వరదల వల్ల గోదావరి నది పరివాహక ప్రాంతాలలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల ముంపుకు గురైన పంటలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. మండలంలో గల కోస్లి, మిట్టాపూర్, యంచ, అల్జాపూర్, నందిగాం, బినోల, తుంగిని, నాళేశ్వర్ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు ముంపుకు గురైన పంట పొలాల వివరాలను అంచన వేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి గోవింద్ ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ముంపుకు గురైన పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు 8 గ్రామాలలో సుమారు 4 వేల 5 వందలు వరి పంట ముంపుకు గురైందని అంచన వేసి వివరాలను సేకరిస్తున్నారు. వీటిపై రెండు మూడు రోజుల్లో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు చెప్పారు. ఆయన మాట్లాడుతూ. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వల్ల ముంపుకు గురై పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని మండల అధికారులను ఆదేశించారు. యంచ, అల్జాపూర్. నందిగాం, బినోల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ప్రభావం తగ్గే వరకు బయటకు రాకూడదని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, అత్యవసర మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ముప్పు తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో నాగనాథ్, ఎంపీ ఓ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, పిఆర్ ఏఈ రాము, ఇరిగేషన్ ఏఈ శ్రీధర్ పాల్గొన్నారు.

## వరద ఉధృతి పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి గోదావరి నది వరద ఉధృతి తీ రాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశీలించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ మొబిన్ ఖాన్ తెలిపారు. శుక్రవారం త్రివేణి సంగమ గోదావరి నది వద్ద ఇరు రాష్ట్రాల మధ్య ఉన్నటువంటి బ్రిడ్జిపై నుండి మీరు భారీ ఎత్తున పొంగి ప్రవహించడంతో చుట్టుపక్కల ఉన్నటువంటి శివార్లలోని పంట నీటిని మునిగిపోయిన వాటిని పరిశీలించారు. మహారాష్ట్ర, నిజాంసాగర్ ఎగువ ప్రాంతాల నుండి భారీ ఎత్తున సుమారు ఆరు లక్షలకు క్యూసెక్కుల నీరును రావడంతో గోదావరి నది తీర ప్రాంతంలో కందకుర్తి ,నీలా, బోర్గం, తాడి బిలోలి ఉన్నటువంటి పంటలు నీట మునిగిపోయిన వాటి వివరాలు తీసుకొని, రైతులకు నష్టం వాటిల్లకుండా ఎమ్మెల్యే సహకారంతో, ప్రభుత్వం చొరవతో నష్టపరిహారం అందించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ పరిశీలనలో మాజీ సర్పంచ్ జావిదొద్దీన్, డైరెక్టర్ అంజయ్య, బోధన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, ఓబీసీ మండలాధ్యక్షుడు లచ్చవార్ నితిన్, కాంగ్రెస్ నాయకులు గంగా కృష్ణ, ఒడ్డెక్క మోహన్, రమేష్, సాయిలు, సాయినాథ్, జల్లయ్య, సద్దాం, గంగాధర్, సాయిలు, సురేష్, శివ, తదితరులు ఉన్నారు.

### సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## జాతీయ క్రీడా దినోత్సవం

**సూర్య ఇందూర్**




జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో మరియు సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు నిజామాబాద్ నగరంలో విద్యార్థులతో సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి బి పవన్ కుమార్ గారు ప్రారంభించి మాట్లాడుతూ భారతదేశం ఆగస్టు 29, 2025న, మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజున జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటుంది, క్రీడా దిగ్గజాలను గౌరవించడానికి మరియు శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించడానికి. 2025 థీమ్, "శాంతియుత సమాజాలను ప్రోత్సహించడానికి క్రీడ", ఐక్యత మరియు జట్టుకృషిని పెంపొందించడంలో క్రీడల పాత్రను నొక్కి చెబుతుంది అని అన్నారు. ఈ వేడుక ఫిట్ ఇండియా మిషన్ సహకారంతో మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా జరుగుతుంది.తదుపరి రాష్ట్ర సైకిల్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకునేటప్పుడు భారతదేశం ఉత్సాహం మరియు ఉత్సాహంతో పునరుజ్జీవింపబడుతుంది, ఇది కాలంగా పరీక్షించబడిన పోటీతత్వం, సహకారం మరియు శారీరక శ్రేయస్సు యొక్క శక్తివంతమైన జ్ఞాపకార్థం. ఈ ప్రత్యేక రోజు క్యాలెండర్‌లో మాత్రమే కాదు, హాకీ మైదానంలో అతని మాయా సామర్థ్యాలు ఒక దేశాన్ని మేల్కొల్పిన మేజర్ ధ్యాన్ చంద్ వారసత్వానికి సంతోషకరమైన వేడుక అని అన్నారు మరియు జాతీయ క్రీడ దినోత్సవం అన్ని పౌరులను, వర్ధమాన క్రీడాకారులను, అప్పుడప్పుడు ఔత్సాహికులను న్యాయమైన ఆట యొక్క కదలిక మరియు స్ఫూర్తిని మరియు క్రీడ అందించే జీవితకాల అభ్యాసాలను జరుపుకోవడానికి ఆహ్వానిస్తుంది. జీవిత క్రీడలో, ఎవరైనా మైదానంలో మరియు వెలుపల క్రమశిక్షణ, స్థితిస్థాపకత మరియు ఐక్యతను పెంపొందించుకోవడం ద్వారా ఛాంపియన్‌గా ఉండగలరని ఇది గుర్తు చేస్తుంది అన్నారుఈ కార్యక్రమంలో రవి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రవి పబ్లిక్ స్కూల్ పాఠశాల యాజమాన్యం సరళ మహేందర్ రెడ్డి, శ్యామ్ కుమార్ మరియు PET శ్రీకాంత్ సైక్లింగ్ సంఘం సభ్యులు దుర్గ మల్లేష్ ,ప్రభాకర్, ఆర్ నరేష్ కుమార్ , మురళి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా వంతెన

**-పట్టించుకోని అధికారులు**

**సూర్య- నవీపేట్**



అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, వాగులు, వంకలు కుంటలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అందులో భాగంగా మండల పరిధిలో గల నాళేశ్వర్, నందిపేట్ మండలం తల్వేద గ్రామాల మధ్య వరద ఉధృతితో వాగు పై గల వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనకు ఒకవైపు అప్రోచ్ రోడ్డుకు రంధ్రం పడి కంకర కొట్టుకుపోతుంది. గత మూడు సంవత్సరాల క్రితం ఇలాగే రంధ్రం పడి అధికారులు పట్టించుకోకపోవడంతో అప్పటి గ్రామ సర్పంచ్ ద్యాగ సరిన్ మరమ్మత్తులు చేయించాడు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు నెలకొనడంతో వంతెన వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. వరద ఉధృతి ఇలాగే కొనసాగితే వంతెనకు ఇరువైపుల రోడ్డు తెగిపోయి రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. వంతెనను శుక్రవారం పరిశీలించిన గ్రామస్తులు మరమ్మత్తులు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పరిశీలించిన వారిలో సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, ఏఈఈ, గ్రామ ప్రత్యేక అధికారి వసంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అఖిల్, కారోబార్ భుజంగరావు, పోతన్న, సంపత్, శంకర్, రాజు, శ్రీకాంత్, గణేష్, సంజీవ్, దశరథ్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలతో జరిగిన నష్టం పై అసెంబ్లీలో చర్చిస్తా

**- నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేలా కృషి చేస్తా - ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

భారీ వర్షాల కారణంగా ఎల్లారెడ్డి నియోజక వర్గంలో భారీగా నష్టం జరిగిందని, జరిగిన నష్టం గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. ఆయన శుక్రవారం పోచారం ప్రాజెక్టును సందర్శించారు. పోచారం ప్రాజెక్టు వచ్చిన భారీ వరదలతో ప్రాజెక్టు వద్ద మట్టి కోతకు గురై గుంత ఏర్పడిన ప్రాంతంలో గురువారం నుంచి జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 70 సంవత్సరాలుగా





కనీ ఇవన్నీ ఎరుగని రీతిలో నియోజకవర్గంలో భారీ వర్షం కురిసి తీవ్ర నష్టం జరిగినట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో భారీ వర్షాలతో జరిగిన నష్టాం గురించి ఆదుకో వడానికి ఎల్లారెడ్డికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా పంటలు నీట మునిగి నష్టం జరిగిందని,పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. భారీ వర్షాలతో నియోజకవర్గంలో చాలా ఇండ్లు కూలాయని, ఇండ్లు కూలిపోయిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. పోచారం ప్రాజెక్టుకు ఎన్నడూ లేనంతగా భారీ వరద వచ్చినప్పటికీ ప్రాజెక్టు చెక్కుచెదర లేదన్నారు.పంట నష్టపోయిన వివరాలను అధికారులు అంచనాలు వేస్తున్నారని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించడానికి కృషి చేస్తాన్నానని,ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, ఇరిగేషన్ డీ ఈ వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి డీఎస్పి శ్రీనివాసచ రావు, సీఐ రాజారెడ్డి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎస్సై భార్గవ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, వెంకట్రాంరెడ్డి,తాండూర్ సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విక్రాంత్ రెడ్డి, ఇమామ్, షాహిద్,సురేందర్ గౌడ్, మురళి గౌడ్, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలి

**- సిపిఎం డిమాండ్**

**సూర్య- నవీపేట్**




రైతాంగానికి జరిగిన నష్టాన్ని కేంద్ర విపత్తుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని శుక్రవారం సిపిఎం డిమాండ్ చేసింది. ఉత్తర తెలం గాణ జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తుండడంతో వరదలు ముం చేత్తుతున్నాయి. మంజీర, గోదావరి నదుల ప్రవాహం తీవ్రతతో ముంపు గ్రామాలైన బినోల, తుంగిని, నాళే శ్వర్, మిట్టాపూర్, యంచ, నందిగాం గ్రామాల రైతాంగం వేసిన పంటలు నీట మునిగాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని కేంద్ర విపత్తుగా పరిగణించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ. ఎకరానికి 25 వేల చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు సహాయక చర్యలు వేగవంతం చేసి ముంపు కు గురైన గ్రామ ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరినారు. ఆయనతోపాటు మండల పార్టీ నాయకులు దేవేందర్ సింగ్ ఉన్నారు.

## దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్

**సూర్య మోర్తాడ్**




మోర్తాడ్ లో నాలుగు రోజుల క్రితం జరిగిన ఒక దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే దొంగను పట్టుకుని సొమ్మును రికవరీ చేశారు. భీమ్గల్ సిఐ సత్యనారాయణ మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం కేసుకు సంబంధించిన వివరాలను తెలిపారు. స్థానిక భగత్ సింగ్ కాలానికి చెందిన గురుడి అమృత్ రావు ఇంట్లో నాలుగు రోజుల క్రితం రాత్రి సమయంలో చోరీ జరిగింది. తన ఇంట్లో ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి 9 మసాలా బంగారం మరియు ఐదు వేల రూపాయాలు దొంగిలించారని పిర్యాదు చేశారని అయన తెలిపారు. కేసు విషయంలో పరిశోధన జరిపిన పోలీసులు ఎర్ల అశోక్ అని నిందితుడిని అదుపులోకి తీసుకొని బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని, అని తెలిపారు. అశోక్ పై కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా రిమాండ్ విధించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మోర్తాడ్ ఎస్ ఐ బి రాము తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద నీటిలో చిక్కుకున్న ఆలయ పూజారి కుటుంబం

**సూర్య- నవీపేట్**



మండలంలో గల తుంగిని గ్రామ శివారు గోదావరి నది ఒడ్డున గల హనుమాన్ ఆల యం శ్రీరామ్ సాగర్ వరద ముంపుకు గురి కావడంతో ఆలయ పూజారి ధరం పాల్ పాండే కుటుంబం వరద నీటిలో చిక్కుకుంది. ఆలయ పూజారి ధరమ్ పాల్ పాండే కుటుంబం గత రెండు సంవత్సరాలుగా ఆలయంలోనే నివాసం ఉంటుండగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీరామ్ సాగర్ ఎగువ ప్రాంతంలో గోదావరి నది పరివాహక ప్రాంతాలు జలమయం అయ్యాయి. శుక్రవారం ఉదయం ఆలయ పూజారి తన భార్య, తల్లి, ముగ్గురు పిల్లలు మరొకరితో సహా ఏడుగురు ఆలయం చుట్టూ జలమయం కావడంతో ఆలయంలోనే చిక్కుకున్నారు. సమాచారం మేరకు రెవెన్యూ, పోలీసులు అధికారులు వెళ్లే పరిశీలించగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఎస్డిఆర్ఎఫ్ బలగాలతో పడవ సహాయంతో కుటుంబాన్ని బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు ఎమ్మార్వో వెంకటరమణ తెలిపారు. పూజారి కుటుంబం గత 15 సంవత్సరాలుగా నిజామాబాద్ లోని గల పలు ఆలయాలలో పూజలు నిర్వహిస్తూ జీవిస్తుండగా ఎడపల్లి మండల కేంద్రం లో తనకు ఇంటి స్థలం ఉన్న ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వ సహకారం లేకపోవడంతో తుంగిని ఆలయంలోనే కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు తనకు శాశ్వతంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా సూర్య దినపత్రికతో ఆవేదన వ్యక్తం చేశారు.

## సెయింట్ ఎలిజబెత్ పాఠశాల విద్యార్థిని శివానికి రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పథకం

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండల్ లోని కిసాన్ నగర్ సెయింట్ ఎలిజబెత్ పాఠ శాలలో ఏ. శివాని 10 వ తరగతి చదువుతుంది. రాష్ట్రస్థాయి ఫెన్సిం గ్ పోటీల్లో రజత పథకాన్ని సాధించారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుందరి తెలిపారు, ఆగస్టు, 28, 2025 వ తేదీలో హైదరాబాద్ లోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రజత. పతకాన్ని సొంతం చేసుకుంది .హెూరాహెూరీగా సాగిన ఫైనల్ మ్యాచ్లో మేడ్చల్ జిల్లా క్రీడాకారిణి చేతిలో 10 ఎ 7 పాయింట్ల తో రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. శివాని పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ మరియు ప్రైమరీ ఇంచార్జ్ సిస్టర్ సురేఖ మరియు ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు ఏ శ్రీకాంత్, కవిత విద్యార్థినిని అభినందించారు.

## సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలి

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ రూరల్ ఎస్సైగా ఉన్న మచ్చేందర్ రెడ్డి, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా సూచిస్తున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, మంజీరా నది పరీవా హక ప్రాంతంలోని ఖాజాపూర్, హున్సా, మందర్న, కుప్పర్గా, హంగర్గా, బిక్నెల్లి గ్రామాల్లో గత రాత్రి నుంచి వరద ఉధృతి పెరిగింది. ఈ నేపథ్యం లో, ప్రజల రాకపోకలకు అంతరాయం కలగడంతో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి. ప్రజలందరూ సురక్షిత కేంద్రాలకు చేరుకుని అధికారులకు సహకరించాలని ఎస్సై కోరారు. ఇంకా ఎవరైనా గ్రామాల్లో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## బిబిపేట చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బుంగ పడ్డ బిబిపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువును గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఎస్డిఆర్ఎఫ్, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఈ బుంగ మూత పనులలో పాలు పంచుకుంటున్నారు. బుంగమూత పనులను త్వరగా పూర్తచెయ్యాలని చెరువులో లోతట్టు ప్రాంతాలలోని గ్రామాల ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి తీసుకుంటున్న రక్షణ చర్యలను పకడ్బందీగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్ వెంట కామారెడ్డి ఆర్డీవో వీణ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## అన్ని భాషల్లో కెల్ల తెలుగు భాష గొప్పది

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



తెలుగు బాషా, క్రీడా దినోత్సవం ముప్కాల్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ తెలుగు రచయిత, భాషావేత్త, సామాజిక దార్శనికులు,వ్యవహారిక భాషను సమర్థిస్తూ పోరాటం చేసిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా, తెలుగు భాష రక్షణకు వారు చేసిన సేవలను స్మరించుకుంటూ మరియు విశ్వ విఖ్యాత హాకీ క్రీడాకారుడు, మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని "జాతీయ క్రీడా దినోత్సవం"గా జరుపుకోవడవం మనందరికీ గర్వకారణం. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు డా. ఓంప్రకాష్ ,అహల్యా, పీడీ ప్రసాద్ సీనియర్ ఉపాధ్యాయులు సునీత నరేష్ నరేందర్ ,చిన్నయ్య ,మధు, నవీన్ ఇందిర పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

**సూర్య మాక్లూర్**



మండలంలోని దాస్ నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం,క్రీడా దినోత్సవం నిర్వహించారు.భాష ఉద్యమానికి కృషి చేసిన గిడుగు వెంకటరామమూర్తి,హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల తెలుగు విభాగాధిపతి బాలమణి మాట్లాడుతూ. .తెలుగు భాష ప్రాముఖ్యతను గిడుగు వెంకటరామమూర్తి చేసిన కృషి, శ్రమ లను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుమలత, సూపరిండెంట్ మహాలక్ష్మి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యో రామ ......రామన్నపేట

## - ప్రకృతి విధ్వంసం తెగిపోయిన సంబంధం - 50 ఎకరాల పంట నష్టం

## - పరిశీలించిన రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

**సూర్య వేల్పూర్**

మండల కేంద్రానికి దగ్గరలో ఉన్న రామన్నపేట గ్రామానికి రెండు రోజు లు కురిసిన భారీ వర్షం తీవ్ర నష్టానికి గురిచేసింది. రెండు రోజుల కురిసి న భారీ వర్షాల వల్ల భారీ విధ్వంసం జరిగింది. వేల్పూర్ మండల కేంద్రానికి రామన్నపేట గ్రామా నికి అనుసంధానం ఉన్న రోడ్డు పూర్తిగా దెబ్బ తింది. రోడ్డు మూడు చోట్ల పూర్తిగా తెగిపోయి రాకపోకలు స్తంభించిపోయాయి. అదేవిధంగా పంట పొలాలు నీట మునిగిపోయాయి. గ్రామస్తు లు మండల కేంద్రం నుండి ఆర్మూర్ వెళ్లడానికి ఒకేదారి కావడంతో ప్రయాణాలు చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పూర్తిగా ధ్వంసమైన రోడ్డును పరిశీలించి నివేదిక తయారుచేసి ఇవ్వాలని ఇంజనీర్ కు ఎంపీడీవోకు ఆదేశాలు ఇచ్చారు. వెనువెంటనే ఇట్టి విషయాన్ని సంబంధి త మంత్రికి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం వచ్చే విధంగా తనవం తు ప్రయత్నం చేస్తానని అన్నారు. అదేవిధంగా మూడు చోట్ల భారీగా కొట్టుకపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు



కోసం తక్షణమే ప్రయత్నాలు ప్రారంభిస్తామని అన్నారు. వర్షం వల్ల పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా విద్యార్థులకు ఉద్యోగస్తులకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. విషయంపై రామన్నపేట గ్రామస్తులు అధికారులకు ప్రజాప్రతి నిధులకు మొరపెట్టుకుంటూ తాత్కాలికం మరమ్మ త్తులను కాకుండా శాశ్వత నిర్మాణాలను చేయాల ని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా భారీ వర్షాల కారణంగా నష్టపోతున్న మాకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం దేనికి సరిపోదని ప్రభుత్వం చేయాల్సిన పనిని నిక్కచ్చిగా చేసినట్లయితే ఇటు పంట పొలాలు కానీ రాకపోకల గాని ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదేవిధంగా జరిగిన నష్టానికి ఇంతవర కు నష్టపరిహారం రాలేదని మరి ఇప్పుడు విషయ ం తెలిసిన వెంటనే వచ్చినా నాయకులు కానీ అధికారులు కానీ మా మొరాలకించి మొక్కుబడి గా చూసి వెళ్లకుండా శాశ్వత ప్రయత్నాలు చేయాలని గ్రామస్తులు అంటున్నారు. మండల కేంద్రానికి కేవలం ఐదారు కిలోమీటర్ల దూరం లోనే ఉన్న రామన్నపేట గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో మోర్తాడు మీదుగా ఆర్మూర్ వెళ్లడానికి చాలా దూరం ప్రయాణం చేయాల్సిన అవసరం ఉన్నది. అయితే ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే మండల కేంద్రానికి ఇదొక్కటే దారి అని ఇది పూర్తిగా విధ్వంసం కావడంతో పనులు వాయిదా వేసుకొని తీవ్ర నష్టానికి గురవుతున్నామని అన్నారు. ఇక వ్యవసాయదారుల విషయానికొస్తే పంట నష్టం అనేది కేవలం నివేదికలకే సరిపోయింది తప్ప ఇంతవరకు నష్టపరిహారం మాకు అందలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు ప్రత్యేకమైన దృష్టి సారించి ఇటు వ్యవసాయ దారులకు గ్రామస్తుల రాకపోగాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. పరిశీలనలో భాగంగా మానాల మోహన్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, గొరాయి నరేందర్, జాగిరపు శోభన్ రెడ్డి, ఎంపీడీవో బాల్ కిషన్, ఇంజనీర్ శ్రీనివాస్, వ్యవసాయశాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గిడుగు జాతీయ పురస్కారానికి గంగా తరంగాలు ఎంపిక

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ గ్రామానికి చెందిన కవయిత్రి గంగ జమున రచించిన గంగా తరంగాలు పుస్తకం గిడుగు రామమూర్తి జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు ఆమె తెలిపింది. గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గిడుగు జాతీయ పురస్కారాల కార్యక్రమం ఆయన జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 31న హైదరాబాద్ లో రవీంద్ర భారతిలో జరుగుతుంది. ఇందులో భాగంగానే గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కళారత్న డా.బిక్కి కృష్ణ ఆహ్వానం పంపినట్లు కవయిత్రి గంగా జమున తెలిపారు

## బాధితులకు ఫోన్లు అప్పగింత

**సూర్య మోర్తాడ్**




పోలీస్ స్టేషన్ పరిధిలో పలు సంఘటనలో ఫోన్లు కోల్పో యిన వారికి వాటిని తిరిగి అప్పగించడం జరిగిందని ఎస్సై బి రాము తెలిపారు. వివిధ ప్రాంతాలలో ఫోన్లు పోగొట్టుకున్నవారు ఫిర్యాదుల చేయడంతో సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసి దాని ఆధారముగా 6 సెల్ ఫోన్లను రికవరీ చేసి ఫిర్యాదు దార్లకు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ తరపున ఫోన్లు అందించినందుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్స్

**-ప్రిన్సిపల్ గాంధీ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి 11వ తరగతి వర కు ఖాళీలు ఉన్న సీట్లకు సోమవా రం స్పాట్ అడ్మిషన్ ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ తోట గాంధీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు ఆసక్తిగల అభ్యర్థులు సోమ వారం అనగా 1/9/25 రోజు ఆదర్శ పాఠశాలకు చేరుకొని అడ్మిషన్ పొందవలసింది ప్రిన్సిపాల్ తోట గాంధీ తెలియచేశారు.

## వరదలకు దెబ్బతిన్న కోళ్ల ఫారం.. మృతి చెందిన కోళ్లు

**- రూ.10 లక్షలు నష్టం వాటిల్లిందని**

**- కన్నీరు పెట్టు కున్న కోళ్ల ఫామ్ యజమాని ...!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని చెరువు కట్ట తెగిపో వడంతో దుంపల కృష్ణప్రసాద్ (రాజు)కు చెందిన కోళ్ల ఫారం పూర్తిగా నీటి తో మునిగిపోయింది. దీంతో సుమారు 6,500 కోళ్ల వరదకు నీట మునిగి మృతి చెందాయి మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం కు తిమ్మాపూర్ చెరు వు కట్ట కు వరద రావడంతో 6మేకలు ఒక ఆవు నీట మునిగి చనిపోయా యి. పది రోజుల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న కోళ్లు చనిపోవడంతో కోళ్ల ఫారం యజమాని కృష్ణప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని కోళ్ల ఫామ్ యాజ మాని పేర్కొన్నారు .తనను ప్రభుత్వమే ఆదుకోవాలని కన్నీళ్ల పర్యంతం వేడుకుంటున్నారు.



## కూలిన ఇళ్లను పరిశీలించిన తహసిల్దార్ ప్రేమ్ కుమార్

**- బాధితులకు నష్టపరిహారం అందేలా చూస్తాం**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని పెద్దారెడ్డి గ్రామంలో శుక్రవారం కూలిన ఇళ్లను రెవెన్యూ తహసిల్దార్ ప్రేమ్ కుమార్ తో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాచాపూర్ గ్రామంలో తో పాటు తదితర గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇళ్లను ఆయన పరిశీలించారు. స్థానిక మాజీ సర్పంచ్ కర్రీ నారా గౌడ్ ను సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు ఆర్థిక సాయం అందేలా, న్యాయం జరిగేలా చూస్తామని భరోసానిచ్చారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన ఆయన, ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే తెలియజేయండి, నేను 24 గంటలు అందుబాటులో ఉంటాను. గ్రామస్తులు ధైర్యంగా ఉండాలి అని అన్నారు. ఈ పర్యటనలో ఎల్లారెడ్డి మండల తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారగౌడ్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, యాసిన్, మాజీ ఎంపీటీసీ సంతోష్ కుమార్, ఏర్ల శ్రీను, గ్రామ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రీడలకు అంక్సాపూర్ విద్యార్థుల ఎంపిక

**సూర్య వేల్పూర్**

జాతీయస్థాయిలో లగోరి క్రీడల్లో రెండవ స్థానాన్ని పొంది అంతర్జా తీయ క్రీడల్లో పాల్గొనడానికి అర్హత సాధించిన అంక్సాపూర్ విద్యార్థులు ఔరా అనిపించుకుంటున్నారు. మండల స్థాయి నుండి అంతర్జా తీయ స్థాయికి ఎదగడం చాలా గొప్ప విషయమని గ్రామస్తులు విద్యార్థు లను అభినందించారు.

## మాతృభాషపై మమకారం కరువైంది

**సూర్య వేల్పూర్**

ఈరోజు మాతృభాష తెలుగు దినోత్సవం కానీ ఈ దినోత్సవం పై పండితులకు మమకారం కరువైంది. కనీసం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న భాషా పండితులైన ఏ ఒక్కరూ మాతృభాషపై కనీస కార్యక్రమాలు నిర్వహించకపోవడం తో మాతృభాష పై మమకారం సన్నగిల్లి పోయింది అని అనుకుంటున్నారు ప్రజలు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎల్కేజీలు యూకేజీలు అంటూ ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్తున్న విద్యార్థులకు అ ఆ లు రాని పరిస్థితి, అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు తెలుగు భాష పై పట్టు నేర్పించడానికి పండితులు చేస్తున్న కృషి నీరుగారి పోతుంది. తెలుగు భాష దినోత్సవం రోజున కనీసం పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుగు భాష పై ఉన్న మక్కువను వివరించాల్సిన అవసరం పాఠశాలలో ఉపాధ్యాయులకు ఎంతైనా ఉంది. కానీ భాష పైనే ఉపాధ్యాయులకే మమకారం తక్కువ అయినప్పుడు విద్యార్థులకు ఏమని చెప్పేది అన్నట్టుగా మారింది. భాషా పండితులు ప్రధానోపాధ్యాయులు కలిసి తెలుగు భాష పై ఉన్న మమకారాన్ని కనీసం వివరించకపోవడం తీరని లోటు. ప్రైవేటు కార్యక్రమాలపై ఉన్న శ్రద్ధ తెలుగు భాష ఉన్నత్యాన్ని నేర్పించడానికి లేకపోవడం విసుపోయే నిజం. విద్యార్థులారా మీరే అన్ని రేపటి పౌరులు మీరే కానీ తెలుగు భాషలో కాదు వేరే భాషల్లో ముందడుగు వేస్తారేమో సాఫ్ట్వేర్ రంగంలో దూసుకుపోతున్న కాలం తెలుగు భాషను చిన్నచూపు చూసిందేమో ఉపాధ్యాయులు కూడా తెలుగు భాషను చిన్నచూపు చూశారు. కాలం కలిసి రాకపోతుందా తెలుగు భాష వెలుగు నింపక పోతుందా చూద్దాం.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దారులకు సన్మానం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ లో విధులు నిర్వహిస్తూ ఆర్మూర్ కు బదిలీపై వెళ్తున్న శ్రీధర్ ను, ఆయన స్థానంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన నూతన తహసీ ల్దార్ ఆర్ శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్రాన్ ఖాన్ సంజీవ్ గౌడ్, అరవింద్, షేక్ జావిద్,యునుస్, ప్రవీణ్ గౌడ్, అన్వర్, ప్రవీణ్, గంగాధర్, మజారుద్దీన్, విద్యాసాగర్, షేరు , సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టేక్రియల్ వద్ద జాతీయ రహదారిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో వరదల ప్రభావిత ప్రాంతాలను జిల్లా ఎస్పీ . రాజేష్ చంద్ర, స్వయంగా పర్యటించి, పరిస్థితిని సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు.భారీ వర్షాల కారణంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టేక్రియాల్ చెరువు దగ్గరలో జాతీయ రహదారి 44 డ్యామేజ్ కావడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయమై జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మట్లాడి రహదారిని త్వరగా పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొగ్గగుడిశా-బాన్సువాడ రూట్, బొగ్గగుడిశా-నిజాంసాగర్ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నందున వాటిని పరిశీలించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీటి ప్రభావంతో చిన్న పూల్ బ్రిడ్జ్ వద్ద పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నత అధికారులకు ఆదేశించారు.అనంతరం నిజాం సాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. భారీ వర్షాల కారణంగా భవనం కొంతవరకు దెబ్బతినడంతో పాటు పరిసరాల్లో నీరు నిల్వ



ఉన్న విషయాన్ని గమనించి, వెంటనే నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.నిజాంసాగర్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సుమారు 78 మందిని గోర్గల్ పునరావాస కేంద్రంలో ఉంచగా ఎస్పీ వారిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి పండ్లు అందజేశారు. ఈ భారీ వర్షాలలో పోలీసుల సేవలను వారు ప్రశంసిస్తూ ఎన్నో ప్రాణాలు మీ చేతుల మీదుగా కాపాడబడ్డాయి" అంటూ అభినందించారు. తడి హిప్పర్గా, చిన్న టాక్లి, పెద్ద టాక్లీ, సిర్పూర్, లింబూర్ గ్రామాల నుంచి సుమారు 250 మందిని మద్నూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి, అలాగే 150 మందిని డోంగ్లి ప్రభుత్వ పాఠశాలలో తరలించి వసతి కల్పించారు. ఈ కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి బాధితులకు పండ్లు అందజేసి వారితో ముచ్చటించారు. మద్నూర్ పోలీసుల సేవలను యస్పి అభినందించారు. అలాగే మద్నూర్ పోలీస్ స్టేషన్‌ను కూడా సందర్శించి స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు.వరద ప్రభావిత రహదారులపై ప్రయాణించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.రహదారి అంచులు, బ్రిడ్జ్‌లు లేదా నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లకూడదు.అధికారుల సూచనలు పాటిస్తూ, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి.పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలు ఆందోళన చెందకూడదని ప్రభుత్వ యంత్రాంగలు అన్ని విధాలా ఏర్పాటు సహాయం అందిస్తుందని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్థానిక పోలీసులకు లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 08468-220069 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలి అని తెలిపినారు. ఆయన ఆయన వెంట పోలీసు అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల బీభత్సం.. జీవనం అతలాకుతలం

**సూర్య బాన్సువాడ**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో జనజీవనాన్ని పూర్తిగా అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు,చెరువులు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యా యి.రోడ్లు తెగిపోవడంతో రాకపోకలు నిలిచి పోయా యి.అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రజలు ఇళ్లలోనే ఇరుక్కుపోయారు.వరద నీటితో మునిగిపోయిన గ్రామాల్లో ప్రజలుభయాందోళన కుగురయ్యారు. పలువురు వరదల్లో చిక్కుకుని ప్రాణాల మీద ఆశలు వదులు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధు లు,అధికారుల సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం.

**విస్తృత సహాయచర్యలు...**

బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు సహాయక చర్యలు విస్తృతంగా చేపట్టబడ్డాయి.రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులను పరామర్శించారు.దగ్గరుండి సహాయక చర్యలను చేపట్టారు.



**ముందుండి నడిపించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి..**

బాన్సువాడ,జుక్కల్ నియోజక వర్గాల్లో సబ్ కలెక్టర్ కిరణ్మయి సుడిగాలి పర్యటన చేసి సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ బాధితులకు భరోసా ఇచ్చారు. ముంపుప్రాంతా ల్లో స్వయంగా తిరుగుతూ సహాయక చర్యలు చేపడుతూ, బాధితులకు మనో ధైర్యాన్ని కల్పించారు.

**మున్సిపల్ సేవలు భేష్...**

మున్సిపల్ చైర్మన్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది,ఇతర శాఖల అధికారులు ముందుండి సహాయక చర్యల్లో పాల్గొన్నారు.వర్షంలో తడుస్తూనే బాన్సువాడ పట్టణమంతా తిరుగుతూ వర్షపు నీరు డ్రైనేజీల ద్వారా సక్రమంగావెళ్లేలా చర్యలు చేపట్టారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి బాధితులకు భరోసా కల్పించారు.

**పోలీస్ సేవలు ప్రశంసనీయం..**

కురుస్తున్న వర్షాల్లో పోలీస్ సేవలు ప్రశంసనీయమైనవి.బాన్సువాడ డి.ఎస్.పి విటల్ రెడ్డి, సిఐ అశోక్ పర్యవేక్షణలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా సహాయక చర్యలు చేపట్టారు.పలుచోట్ల ప్రాణాలకు తెగించి ప్రజలను రక్షించడం ప్రత్యేకంగా చెప్పుకో వాలి.వాగులు,వంకల వద్దకు ఎవరూ రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

**నేతల పర్యటన ..**

ప్రజా ప్రతినిధులు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, ప్రజలకు భరోసా కల్పించారు. సహాయ సామగ్రి పంపిణీ చేసి, ఆత్మస్థైర్యం ఇచ్చారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. వరద సమస్యల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## పీ.హెచ్.సీ, ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ఇందూర్**



బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వరద ముంపు నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అనంతరం కలెక్టర్ పెగడాపల్లి గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు పంపిణీ జరిగేలా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచామని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రెండో వార్డులో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ట్రాన్స్కో సిబ్బంది...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని 2 వ వార్డు పరిధిలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా లో ఓల్టేజ్ సమస్య తలెత్తింది. దీంతో కరెంటు సరఫరా లేక బీసీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విద్యు త్ అధికారులకు సమస్యను పరిష్కరించాలని తెలియజేయడంతో దాంతో శుక్రవారం ట్రాన్స్ కో ఏఈ స్వామి ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది తో ట్రాన్స్ఫార్మర్ దగ్గర మరమ్మత్తులు చేసి ఏట్టకేలకు విద్యుత్తు పనులు పూర్తి చేశారు. రెండవ వార్డ్ లోనీ లో వోల్టేజ్ సమస్య తీరిపోయింది. వర్షాన్ని లెక్కచేయకుండా వ్యయప్రయాసలకోర్చుని మరి మరమ్మత్తులు చేసిన విద్యుత్ శాఖ అధికారుల తో పాటు లైన్మెన్ శశికాంత్ రెడ్డి, కి విద్యుత్ సిబ్బంది కి రెండవ వార్డ్ ప్రజల తరఫున కాలనీవాసులు మహేష్ ధన్యవాదాలు.తెలిపారు

## జాతీయ రహదారి44 పై భారీగా ట్రాఫిక్ జామ్ పునరుద్ధరణ పనులపై నేషనల్ హైవే అథారిటీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా భారీ వర్షాలతో కారణంగా 44 జాతీయ రహదారిపై బిరుదుల పక్కన రోడ్డు కొట్టుకు పోవడంతో ట్రాఫిక్ మళ్ళీ స్తంభించి పోయింది నిన్న గంటలకు నిలిచి పోయిన వాహనాలు పోలీసులు దారి మళ్ళించారు శుక్రవారం రోజున మళ్లీ వాహనాల రద్దీతో ప్రయాణికులు సతమతమవుతున్నారు కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి అటు హైదరాబాద్ రోడ్డు ఇటు సదాశివ నగర్ వరకు ఎక్కడి వాహనాలు అక్కడే స్తంభించిపోయాయి సుమారు 20 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది సుమారుగా ఐదు గంటలుగా ప్రయాణికుల అవస్థలు పడుతూనే ఉన్నారు. దీనిపై పోలీసులు కుప్రియల్ నుంచి వాహనాలను మళ్లిస్తూ ట్రాఫిక్ ను పునరుద్ధరిస్తూ ట్రాఫిక్ జామ్ కావడానికి క్యాసం పల్లి జంగంపల్లి టేక్రియల్ వద్ద బ్రిడ్జిల వద్ద కోతకు గురి కావడమే ఇందుకు కారణమని జాతీయ రహదారి అభివృద్ధి అధికారులు రహదారి పునరుద్ధరణ పనులు శరవేగంగా పనులుచేస్తున్నారు. వాహనాలకు ఇబ్బంది కలవకుండా మరి కొన్ని గంటల్లో జాతీయ రహదారి పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని నేషనల్ అథారిటీ అధికారులు తెలియజేస్తున్నారు.

## అధికారులుమౌలిక వసతుల పునరుద్ధరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో కురిసిన భారీ వర్షాల వలన దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసిలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల వలన దెబ్బతిన్న నేషనల్ హైవే, ఆర్ & బి, పంచాయతీ రాజ్, మున్సిపల్ రహదారులు, విధ్యుత్, త్రాగునీరు, ఇరిగేషన్ ప్రాజెక్టుల మరమ్మత్తు, గ్రామపంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని, పంటనష్టం వివరాలను అందించాలని సంభందిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, సంభందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ కాకతీయ పనులతో చెరువులు కుంటలు నిలదొక్కుకున్నాయి

**- మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువును మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు మరియు నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వంశీ త్యావర్, మహమ్మద్ జావీద్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ ఇష్టకార్ నీటి ప్రవాహ వేగాన్ని వరద ఉద్రుతిని పరిశీలించారు. భారీ వర్షాలను ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు మాట్లాడుతూ గతంలో చెరువులను మిషన్ కాకతీయ పథకంలో మండలంలోని అన్ని గ్రామాల చెరువులు కుంటలు పరిశీలించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూంపల్లి గ్రామంలో రైతులు తమ పంట పొలాలకు రెండు పంటలకు నీరు కావాలని అలుగు పక్కనున్న కాలువను స్వయంగా ఈరోజు మరమ్మత్తు చేసుకున్నారు. రైతులు కూడా అధికారులకు ఆ విధంగా సహాయ సహకారాలు అందిస్తే అన్ని చెరువులు కుంటలు నీటితో కలకల్లాడుతాయి అన్నారు. కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకుడు కళాలి సాయ గౌడ్, మోషన్ పూర్ దత్తన్న, కుప్రియల్ మాజీ గ్రామం అభివృద్ధి కమిటీ చాకలి లింగం తదితరులు పాల్గొన్నారు.